## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 54 మంగళవారం, మే 28, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8


## విచారణకు వస్తున్నా... వీడియో విడుదల చేసిన ప్రజ్వల్ రేవణ్ణ



మాజీ ప్రధాని దేవెగౌడ మనవడు, జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ తీవ్రస్థాయిలో లైంగిక అఘాయిత్యాల ఆరోపణలు రావడంతో విదేశాలకు పారిపోయిన సంగతి తెలిసిందే. ప్రజ్వల్ రేవణ్ణ, ఆయన తండ్రి హెచ్ డీ రేవణ్ణ లైంగిక దాడుల గురించి ఫిర్యాదులు అందిన నేపథ్యంలో, ఈ కేసులను సిట్ విచారిస్తోంది. తాజాగా, ప్రజ్వల్ రేవణ్ణ ఓ సెల్ఫీ వీడియో విడుదల చేశారు. ఈ కేసులో విచారణ ఎదుర్కొంటానని స్పష్టం చేశారు. మే 31వ తేదీ ఉదయం 10 గంటలకు సిట్ ఎదుట హాజరవుతానని వెల్లడించారు. సిట్ దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తానని ప్రజ్వల్ రేవణ్ణ తన సెల్ఫీ వీడియోలో పేర్కొన్నారు. న్యాయ వ్యవస్థపై తనకు పూర్తిగా నమ్మకం ఉందని అన్నారు. ముందుగా అనుకున్న ప్రకారమే తాను విదేశీ పర్యటనకు వెళ్లానని, పారిపోలేదని వివరణ ఇచ్చారు. ఏప్రిల్ 26న ఎన్నికల ముందు వరకు తనపై ఎలాంటి కేసు లేదని, విదేశీ పర్యటనకు వెళ్లగానే ఆరోపణలు మొదలయ్యాయని ప్రజ్వల్ రేవణ్ణ వ్యాఖ్యానించారు. తనపై రాజకీయ కుట్ర జరుగుతోందని... రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలు తనపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మే 31న సిట్ విచారణకు హాజరై వివరాలు అందిస్తానని వెల్లడించారు.

## మోదీ మరోసారి ప్రధాని కాబోరు... ఇది నా గ్యారెంటీ: రాహుల్ గాంధీ

నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని కాబోరని... ఇది తన గ్యారెంటీ అని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఓటమి ఖాయమని జోస్యం చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బీహార్‌లో ఆయన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రధాని మోదీ తనను తాను నిజమైన దేశభక్తుడిగా ప్రకటించుకుంటారని... కానీ అగ్నిపథ్ పథకంతో జవాన్లను అవమానించారని విమర్శించారు. సమస్యల నుంచి దృష్టి మరల్చేందుకే ప్రధాని మోదీ తనను దేశం కోసం భగవంతుడు పంపించాడని చెప్పుకుంటారని ఎద్దేవా చేశారు. తానొక నిజమైన దేశభక్తుడినని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అందుకే ఆయన మరోసారి ప్రధాని కావడం కష్టమే అన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలన్న కాషాయ పార్టీ కుట్రలను తాము తిప్పికొడతామని పేర్కొన్నారు. ఇండియా కూటమికి ఆదరణ లభిస్తోందని... విజయం ఖాయమన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే అగ్నిపథ్‌ను తొలగిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న 30 లక్షల ఖాళీలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. నెల నెలా ప్రతి మహిళా బ్యాంకు ఖాతాలో రూ.8500 జమ చేస్తామన్నారు. ఎన్నికల తర్వాత బీజేపీ ఓడిపోతుందని... అప్పుడు మోదీని ఈడీ ప్రశ్నించడం ఖాయమన్నారు. అదానీ గురించి ఈడీ అడిగితే... 'తనకు తెలియదు... దేవుడు చెప్పాడు' అని మోదీ అంటారని ఎద్దేవా చేశారు. మోదీ సుదీర్ఘ ప్రసంగాలు చేస్తారని... ప్రజలను విడదీసే ప్రయత్నాలు చేస్తారని ఆరోపించారు. కానీ దేశంలోని యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలన్నారు. విభజన రాజకీయాలు చేయకుండా... నిరుద్యోగిత వంటి అంశాలపై దృష్టి సారించాలని సూచించారు.





## కవిత బెయిల్ విచారణ రేపటికి వాయిదా

లిక్కర్ స్కామ్ కేసులో కవిత బెయిల్ పిటిషన్ రేపటికి వాయిదా పడింది. జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారణ చేపట్టగా.. సీబీఐ, ఈడీ కేసుల్లో దాఖలైన బెయిల్ పిటిషన్లపై రేపు విచారణ జరగనుంది. ఈ కేసులో బెయిల్ కోరడంతో పాటు అరెస్టు, రిమాండ్‌ను కవిత సవాల్ చేశారు. ఎమ్మెల్సీ కవిత తరపున ఇవాళ విక్రమ్ చౌదరి వాదనలు వినిపించారు. కవిత అరెస్టులో దర్యాప్తు సంస్థలు చట్టాన్ని ఉల్లంఘించాయని ఆరోపించారు. కవిత తరపు న్యాయవాది విక్రమ్ చౌదరి పలు కీలక విషయాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కవితపై కఠిన చర్యలు తీసుకోబోమంటూ సుప్రీం కోర్టులో ఈడీ అండర్ టేకింగ్ ఇచ్చిందని.. కవిత వేసిన రిట్ పిటిషన్ సుప్రీంకోర్టులో పెండింగులో ఉన్న కారణంగా విచారణ ముందుకు సాగడం లేదని ఈడీ సుప్రీంకోర్టుకు లేఖ రాసిందని తెలిపారు. తాము ఇచ్చిన అండర్ టేకింగ్ తదుపరి వాయిదా వరకే అని చెప్పారు. సుప్రీం కోర్టులో కేసు పెండింగులో ఉండగానే 41(ఏ) ప్రకారం సమన్లు జారీ చేశా రని ఆయన గుర్తు చేశారు. సీఆర్పీసీ 161 ప్రకారం మొదట నోటీసులు ఇచ్చినవారు, తర్వాత 41(ఏ)కు ఎందుకు మారారో తెలియదన్నారు. సుప్రీంకోర్టులో విచారణ జరిగుతుండగానే ఈడీ బృందం కవిత ఇంట్లో ఉందని తెలిపారు. అదే రోజు ఈడీ కవితను అరెస్టు చేస్తున్నట్టు ప్రకటించిందన్నారు. ఇదిలా ఉంటే.. జ్యుడీషియల్ కస్టడీలో ఉండగానే కవితను ప్రశ్నించాలంటూ సీబీఐ పిటిషన్ వేసింది. ఆ పిటిషన్‌ను కోర్టు అంగీకరించింది. కానీ కవితకు మాత్రం ఎలాంటి సమాచారం లేదని తెలిపారు. సీఆర్పీసీ నిబంధనల ప్రకారం సీబీఐ ప్రశ్నించాలంటే కవిత వాదన కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుందని స్పష్టంచేశారు.

## సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు కొత్త లుక్: సీఎం రేవంత్

**కార్పొరేట్ తరహాలో నిర్మాణం**

**అధునాతనమైన భవనాలు**

**పరిసరాలు ఆహ్లాదంగా ఉండేలా తీర్చిదిద్దాలి**

**మోడల్‌గా ఉండాలని సీఎం రేవంత్ నిర్ణయం**



రిజిస్ట్రేషన్లకు వచ్చే వాళ్లు కూర్చోడానికి కుర్చీలు లేకుండా.. చెట్ల కింద, నీడ దొరికిన చోట నిరీక్షించే పరిస్థితి ఇకపై ఉండకూడదని సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో అన్నారు. రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులను మోడల్ రిజిస్ట్రేషన్ ఆఫీసులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. సోమవారం అధికారులతో జరిగిన సమీక్షలో ఈ విషయాన్ని వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 144 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులున్నాయి. వీటిలో 38 ఆఫీసులు మాత్రమే సొంత భవనాల్లో ఉన్నాయి. ఆదిలాబాద్‌లో బోథ్, మేడ్చల్ జిల్లా షామీర్? పేట సబ్? రిజిస్ట్రార్ ఆఫీసులు ఎన్నికల కోడ్ తర్వాత ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి.

**అద్దె భవనాల్లో 104 ఆఫీసులు..**

ఇక.. మిగతా 104 ఆఫీసులు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. 52చోట్ల ఆఫీసులకు అవసరమయ్యే భవనాల నిర్మాణానికి ప్రభుత్వ భూమి కూడా కేటాయించారు. భూములు రెడీగా ఉన్న చోట వీలైనంత త్వరగా మోడల్ రిజిస్ట్రేషన్ ఆఫీసులను నిర్మించాలని సీఎం నిర్ణయం తీసుకున్నారు. మిగతా 52 సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు సరిపడే స్థలాలను అన్వేషించాలని, పబ్లిక్ యుటిలిటీ కింద సేకరించిన స్థలాలు అందుబాటులో ఉంటే.. అక్కడే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. కాగా, మొదటి దశలో ఆదాయం ఎక్కువగా తెచ్చిపెడుతున్న రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాల పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల నిర్మాణాలకు ప్రాధాన్యమివ్వాలని నిర్ణయించారు. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులకు వచ్చే క్రయ విక్రయదారులు తమ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగిసేంత సేపు మంచి ఆతిథ్యమిచ్చే, ఆహ్లాదంగా ఉండే కార్పొరేట్ లుక్, వెయిటింగ్ హాల్, డ్రింకింగ్ వాటర్, కెఫేటెరియా లాంటి అన్ని సదుపాయాలుండాలని, అవన్నీ ఉండేలా అధునాతన నిర్మాణాలు చేపట్టాలని సీఎం సూచించారు. ఎక్కువ రిజిస్ట్రేషన్లు జరిగే చోట సిబ్బంది కొరత లేకుండా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఆదాయం తక్కువగా ఉన్న జిల్లాల ఆఫీసుల నుంచి ఎక్కువ పని ఉన్న చోటికి సిబ్బందిని సర్దుబాటు చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర అధికారిక చిహ్నంపై చిత్రకారులు రుద్ర రాజేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ పలు నమూనాలను పరిశీలించారు. తుది నమూనాపై సీఎం పలు సూచనలు చేశారు. ఇప్పటికే తెలంగాణ కోడ్ టీఎస్ స్థానంలో టీజీని తీసుకొచ్చారు. టీఎస్ స్థానంలో టీజీని అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే.



## పైరవీ చేసి పదవి తెచ్చుకోవడానికి మాది కాంగ్రెస్ పార్టీ కాదు

**::: బీజేపీ నేత మహేశ్వర్‌రెడ్డి**

పైరవీ చేసి బీజేపీ ఎల్పీ లీడర్ పదవిని తెచ్చుకోలేదని... అందరి సమన్వయంతో తనకు అవకాశం కల్పించారని తెలంగాణ రాష్ట్ర బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. అయినా ఉత్తమ్ కుమార్ రెడ్డి గతంలో పీసీసీ అధ్యక్ష పదవిని ఎలా తెచ్చుకున్నారో మాకు తెలియదా? అని విమర్శలు గుప్పించారు. సోమవారం ఆయన రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... పైరవీ చేసి పదవి తెచ్చుకోవడానికి తమది కాంగ్రెస్ పార్టీ కాదన్నారు. అయినప్పటికీ తాను వారిలా దిగజారి ఆరోపణలు చేయలేనన్నారు. తాను తమ అధ్యక్షుడి అనుమతితోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసేందుకు వెళ్లినట్లు చెప్పారు. ఆర్ ట్యాక్స్, బీ ట్యాక్స్‌పై మాట్లాడినప్పుడు స్పందించని ఉత్తమ్ కుమార్ రెడ్డి యూ ట్యాక్స్‌పై మాట్లాడినప్పుడు మాత్రం స్పందించారంటే ఎంతగా అవినీతి జరుగుతోందో అర్థం చేసుకోవచ్చునని వ్యాఖ్యానించారు. పౌరసరఫరా శాఖలో జరిగిన అవినీతిపై సిట్టింగ్ జడ్జితో లేదా సీబీఐతో విచారణ జరిపించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తాము 19 ప్రశ్నలతో లేఖ రాస్తే ఒక్క ప్రశ్నకు మాత్రమే ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పారని విమర్శించారు. తాను చేసిన ఆరోపణలపై ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు.

## గుంటూరు జిల్లాలో స్ట్రాంగ్ రూమ్‌లు పరిశీలించిన సీఈవో ముఖేశ్ కుమార్ మీనా




ఏపీలో కౌంటింగ్ కు సమయం దగ్గరవుతుండడంతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్ కుమార్ మీనా స్ట్రాంగ్ రూమ్ ల భద్రతను పరిశీలించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నారు. ఇవాళ గుంటూరు జిల్లాలో నాగార్జున యూనివర్సిటీ వద్ద ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ లను ముఖేశ్ కుమార్ మీనా పరిశీలించారు. ఆయన వెంట జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఎస్పీ తుషార్ డూడీ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా సీఈవో ముఖేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ, కౌంటింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేశామని వెల్లడించారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని... అభ్యర్థులు, ఏజెంట్లు రెండుసార్లు పరిశీలించే అవకాశం కల్పించామని వివరించారు. అల్లర్ల దృష్ట్యా రాష్ట్రానికి 20 కంపెనీల కేంద్ర బలగాలను కేటాయించామని, కౌంటింగ్ రోజు, ఆ తర్వాత ఘర్షణలు జరగకుండా పటిష్ఠ భద్రత ఏర్పాటు చేస్తున్నామని మీనా వివరించారు. ప్రస్తుతం పల్నాడులో పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని తెలిపారు.

## పిన్నెల్లి ముందస్తు బెయిల్ పిటిషన్ పై తీర్పు రిజర్వ్

పోలింగ్ రోజున ఈవీఎం ధ్వంసం చేసిన కేసులో ఏ-1 నిందితుడిగా ఉన్న మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముందస్తు బెయిల్ కోరుతూ ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో ఆయనకు ఇప్పటికే ఊరట లభించింది. అయితే, ఈవీఎంను ధ్వంసం చేసే ప్రయత్నంలో తనను అడ్డుకున్న టీడీపీ ఏజెంట్ పై హత్యాయత్నం చేసిన ఆరోపణలతో నమోదైన కేసులో పిన్నెల్లి ముందస్తు బెయిల్ కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా ఈ పిటిషన్ పై హైకోర్టులో ఇరు పక్షాల వాదనలు పూర్తయ్యాయి. హైకోర్టు ధర్మాసనం తీర్పును రేపటికి రిజర్వ్ చేసింది. ఈవీఎం ధ్వంసం కేసులో ఇటీవల పిన్నెల్లికి ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. జూన్ 6 వరకు ఆయనపై చర్యలు తీసుకోవద్దంటూ హైకోర్టు పోలీసులను ఆదేశించింది. అదే సమయంలో పిన్నెల్లికి కూడా హైకోర్టు పలు షరతులు విధించింది. జూన్ 6వ తేదీ వరకు నరసరావుపేటలోనే ఉండాలని, కౌంటింగ్ రోజున మాచర్లకు వెళ్లరాదని ఆదేశించింది.







## విత్తనాలు కొనుగోలు పై అవగాహన సదస్సు

సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం జనసముద్రం :- ప్రతినిధి కథనం 28 మే. ఝరసంగం మండలం పరిధిలో దేవరంపల్లి గ్రామంలో సోమవారం ఉదయం రైతు వేదిక భవన్ లో విత్తన కొలుగోలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారి సుకుమార్, మాట్లాడుతూ విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి మార్గ నిర్దేశం చేశారు, లూజుగా ఉన్న సంచి విత్తనాలు కొనుగోలు చేయరాదు, కొనుగోలు చేసిన విత్తనాలకు రసీదులను, కంపనీ పేరు, బ్యాచ్ లాట్ నెంబర్, ఉండే విదంగా చూసుకోవాలని తెలిపారు, విత్తన పాకెట్లు బిల్లులు రసీదు ను పంటకాలం పూర్తి అయ్యేవరకు భద్రతగా దాచుకోవాలని, వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ దగ్గర మాత్రమే, విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. వర్షపాతం బాగా నమోదు అయిన తర్వాతనే పంటలు విత్తుకోవాలని తెలియజేశారు, పంటల వివరాలు కచ్చితంగా నమోదు చేసుకోవాలని పట్ట మార్పిడి, రైతుబంధు, రైతు బీమా, ఏ విధమైన సమాచారం కోసం ఎల్లవేళలా నన్ను సంప్రదించొచ్చు అని రైతులకు అవగాహన కల్పిస్తూ మార్గం నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శివశంకర్, మాజీ రైతు కో - ఆర్డినేటర్ జైపాల్, వార్డ్ మెంబర్స్ శేఖర్, గ్రామ పెద్దలు నాగన్న సౌకారి, ఫీల్డ్ అసిస్టెంట్ శేఖర్, రైతులు సంగన్న, మల్లేశం, మొగులయ్య, నర్సింలు, చంద్రన్న, సంజీవయ్య, నసీర్ తదితరులు పాల్గొన్నారు.



## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

జనసముద్రం మే 27 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలిపట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ సందర్బంగా పలు పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.కొత్తగూడెం పట్టణంలోనిరామచంద్ర హై స్కూల్ మరియు పోస్ట్ ఆఫీస్ సెంటర్ నందు గల సింగరేణి స్కూల్ నందు భద్రతా ఏర్పాట్లను పరిశీలించి అక్కడ పోలింగ్ విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేసిన ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టిష్టమైన బందోబస్త్ నడుమ ప్రశాంత వాతావరణంలో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియ



## దామెర గ్రామ బూత్ అధ్యక్షులు శ్యాం సింగ్ పరామర్శించిన జెఎస్అర్

ఎల్కతుర్తి మే 27 జన సముద్రం న్యూస్హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం దామెర గ్రామ బీజేపీ బూత్ అధ్యక్షులు ఠాకూర్ శ్యాం సింగ్ కుమారుడు ఠాకూర్ కిషన్ సింగ్ తెలు కాటుతో మృతి చెందిన విషయం తెలుసుని వారి కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా జె ఎస్ ఆర్ మాట్లాడుతూ యువకుడైన కిషన్ సింగ్ విషపు పురుగు కాటుతో మృతి చెందడం బాధాకరం అని,చేతికి అందవచ్చిన కుమారుడు అర్థంతరంగా మృతి చెందడం తీరని లోటని,వారి కుటుంబానికి భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని,వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.వీరి వెంట బీజేపీ మండల అధ్యక్షులు కుడితాడి చిరంజీవి,మధుకర్,మాజీ ఎంపీటీసీ లచ్చిరెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు బూరుగుల రామారావు బి జె వై ఎం మండల అధ్యక్షులు శ్రీకాంత్,రాకేష్,రమేష్ యాదవ్,అదాం ,శ్రీనివాస్, రఘోత్తమరెడ్డి, మాజీ సర్పంచ్ అనిత రాజు, వేణు,నవీన్,బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీజి టికా పై జిల్లా స్థాయి శిక్షణ... జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్

### ఇంటింటి సర్వే తో లబ్ధిదారుల గుర్తింపు

జనసముద్రం : మే 27 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )జిల్లాలో ఉన్న పెద్దలందరికీ బీసీజి టీకా అందించేందుకు సిబ్బందికి జిల్లా శిక్షణ అందించామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్టిపిసి లోనే మిలీనియం హాల్ లో పెద్దలకు టీబీ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహణపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులకు , పర్యవేక్షణ అధికారులకు, ఆశ నోడల్ పర్సన్, టీబీ నోడల్ పర్సన్స్ లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాల్లోని పెద్దలకు ఉచితంగా బీసీజీ వ్యాక్సినేషన్ అందించేందుకు వీలుగా అవసరమైన కార్యాచరణ చురుకుగా సాగుతోందనీ, ఈ శిక్షణ తరువాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. అదేవిధంగా ఈ బి.సి.జి. వాక్సిన్ సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాగా చిన్న పిల్లలకు ఇచ్చేదని, పెద్దవారికి అడల్ట్ డోస్ ఇస్తారని, ఈ వ్యాక్సిన్ పైన అపోహలు పడొద్దని అన్నారు.ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, వెల్నెస్, వ్యాక్సినేషన్ కేంద్రాల్లో వాక్సిన్ ఇచ్చేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎవరెవరికి ఇవ్వాలనేది



ఇంటింటి సర్వే ఆధారంగా గుర్తిస్తున్నామని అన్నారు.అనంతరం డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్స్ డా .విష్ణు, డా.అతుల్ నజీమ్, స్టేట్ టి.బి. కోఆర్డినేటర్ డా.ఆదిత్య, ఎం.ఎస్.ఎచ్ శ్రీ రాజేశ్వర్ లు, వైద్యులకు,వైద్య సిబ్బంది ఇంటి ఇంటికి వెళ్లి సర్వే ద్వారా బీసీజీ వాక్సిన్ అర్హులను గుర్తించి, క్షయ వ్యాధి నివారణ లో ఈ వాక్సిన్ విజయవంతం పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.పి.కృపా బాయి, డా.కె.వి.సుధాకర్ రెడ్డి, ప్రోగ్రామ్ అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బీరన్న బోనమెత్తిన వోడితల ప్రణవ్ గారు

### సల్లంగా చూడాలని బీరన్నకు కి మొక్కులు

### సల్లంగా చూడు బీరన్న.. అంటూ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్

### వొడితల ప్రణవ్ గారు బోనం ఎత్తుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

జన సముద్రం న్యూస్ ఇల్లంతకుంట మే 27:రిపోర్టర్ సతీష్ పల్లె ఇల్లందకుంట మండలంలోని మల్యాల, లక్ష్మాజపల్లి గ్రామాలలో బీరన్న ఉత్సవాలలో భాగంగా వందలాది మంది మహిళలు నెత్తిన బోనాలు పెట్టుకుని డప్పు చప్పుల మధ్య నృత్యాలు చేస్తూ బీరన్నకు బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రణవ్ గార్కి స్థానికులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కులదేవతల పండుగలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం అని, గ్రామ దేవతలను పూజించడం వల్ల గ్రామంలోని ప్రజలు సుఖశాంతులతో ఉండటంతో పాటు పాడిపంటలు సమృద్ధిగా ఉండి ఆయురారోగ్యాలతో ఉంటారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. గ్రామ



దేవతల ఉత్సవాలు జరపడం మంచి సాంప్రదాయమని పేర్కొన్నారు.హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ గారి వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డి గెలుపు కోసం కృషిచేసిన కూనూరు గ్రామ శాఖ అధ్యక్షులు పాశం మహేష్

### -పట్టబద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న:పాశం మహేష్ దంపతులు



యాదాద్రి భువనగిరి జిల్లా మే.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి:-ఉమ్మడి నల్లగొండ,వరంగల్,ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సందర్భంగా భువనగిరి మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ బూత్ దగ్గర పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపుకోసం కూనూరు గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లు వచ్చిన వారిని భువనగిరిలో ఉన్న ఎమ్మెల్సీ ఎన్నికల బూత్ దగ్గరకి తరలించి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి సీరియల్ నంబర్ 3 నంబర్ ప్రక్కన మొదటి ప్రధాన ఓటు వేసి గెలిపించే విదంగా కృషిచేస్తు బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి బారీ మెజారిటీ ఓట్లతో గెలుస్తున్నారు అని తెలియచేస్తు రాకేష్ రెడ్డి పైనా పోటీ చేస్తున్న ప్రత్యర్థి అడ్రస్ లేకుండా పోతారు అని తెలియజేసినారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రత్యర్థి స్థానంలో ఉన్నా ఒక వ్యక్తి ఒక న్యూస్ ఛానల్ పెట్టి సోషల్ మీడియా పేరుతో రాజకీయం చేస్తు పది పార్టీల కండువాలు వేసుకొని పలు పార్టీలు మారి సొంత లాభం కోసం మీడియా ముసుగులో భూకబ్జాలు వసూలు దందాలు చేసి వందల కోట్లు సంపాదించి యావత్ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తిని పూర్తిగా అతని మీద వ్యతిరేకతతో కేసీఆర్ మీద అభిమానంతో బిఆర్ఎస్ పార్టీ మీద ప్రేమతో ప్రభుత్వంని ప్రశ్నించే గొంతుక ఏనుగుల రాకేష్ రెడ్డి కావలని వారికి మద్దతిస్తూ భారీ మెజారిటీ ఓట్లతో గెలిపిస్తున్న



ఉమ్మడి,నల్లగొండ,వరంగల్,ఖమ్మం పట్టబద్రులకు ధాన్యవాదాలు తెలుపుతు కూనూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పాశం మహేష్ నందిని ఇరువూరు దంపతులు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపుకోసం ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## మల్లారెడ్డిపేట విలేజ్ ప్రజలకు అసౌకర్యంగా ఆటో. స్టాపులు

### మల్లారెడ్డిపెట్,స్కూల్ వరకు. వెసులుబాటు కల్పించాలని డిమాండ్, గొల్లపల్లి నుండి పాత బస్టాండ్ స్టాప్. వరకు.రావాలని డిమాండ్, వెసులుబాటు కల్పించాలని పబ్లిక్ డిమాండ్,

రాజన్న సిరిసిల్ల జిల్లా జనసముద్రం ప్రతినిధి మే 27,మల్లారెడ్డి పేట్ విలేజ్, రవాణా ట్రాఫిక్ సమస్య,బస్ స్టాప్.ఆటో.స్టాప్,ఈ.సమస్యలపై పబ్లిక్,సమాచారం కోరుతూ, ఇబ్బందులు వివరించడం జరిగింది,గొల్లపల్లి.నుండి. లింగన్నపేట వెళ్లే దారికి,బస్ స్టాప్. ఆటో స్టాప్,స్కూల్ వద్దకు.బస్సులు మరియూ,ఆటోలు ఆపడం.బస్ స్టాప్ ఏర్పాటు చేయడం, కోరడం జరిగింది, కొత్త బస్టాండ్,స్టాప్. స్కూల్ వద్ద, స్టాప్,పాత బస్టాండ్ స్టాప్ ఆల్రెడీ ఉన్నది, ఈ మూడు ప్లేసులో ఆటోలను బస్సులను,ఆపలని, కోరడం జరిగింది,గొల్లపల్లి నుంచి, మల్లారెడ్డి పేట్,వస్తున్న ప్రతి ఒక్క ఆటో,పాత బస్టాండ్ వరకు ఆటోలు, రావాలని ఆటోలో తీసుకువెళ్లాలని,బయలుదేరడం, రావడం, కొనసాగించాలని కోరడం, జరిగింది,వృద్ధులకు మరియు లేడీస్,.చంటిపిల్లలు, హాస్పిటల్ తీసుకెళ్లడానికి రావడానికి పాత బస్టాండ్ వరకు ఆటోలు, రాని కారణంగా,ఇబ్బందులు అవుతున్నామని,తెలపడం జరిగింది,రోగులకు చంటి పిల్లలను తీసుకుని, రావడానికి మహిళలకు, ఇబ్బందికరంగా ఉందని, తెలియజేయడం, జరిగింది.,గొల్లపల్లి నుంచి వచ్చే ఆటోలు,పాత బస్టాండ్ వరకు, రావలసిందిగా కోరుచున్నారు, లింగన్నపేట్ నుండి. ఆటోలు, పాత బస్టాండ్ కొత్త బస్టాండ్, స్కూల్ వరకు ఆటోలు పబ్లిక్కు వెసులుబాటుకల్పించాలని, కోరుతున్నారు, లింగన్నపేట నుంచి, మల్లారెడ్డిపేట స్కూల్ వరకు, హనుమాన్ టెంపుల్ వెళ్లడానికి వె సులుబాటు కల్పించాలని, కోరడం జరుగుతుంది, గొల్లపల్లి నుండి వచ్చే ఆటోలుపాత బస్టాండ్ వరకు, రావాలని కోరడం జరిగింది, విలేజ్ మరియు ఇతర విలేజ్, ఆటోలు పాత బస్టాండ్ స్టాప్, వద్ద. ఆపుకోగలరు కోరడం, జరుగుతుంది, ఆటో యూనియన్ వాళ్ళు ఇటువంటి వెసులుబాటు,కల్పించలేక పోతే. పోలీస్, స్టేషన్ కాంప్లిమెంట్ చేయడం, జరుగుతుంది,, మల్లారెడ్డిపేట ఆటో యూనియన్ వాళ్లు,గొల్లపల్లి ఆటో యూనియన్ వారు , లింగన్నపేట ఆటో,యూనియన్ వాళ్లు,, కలిసికట్టుగా మాట్లాడుకొని, మల్లారెడ్డిపేట ప్రజలకు, వెసులుబాటు కల్పించవలసిన కోరడం జరుగుతుంది,



## ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి

### ఏవో ప్రభాకర్ రెడ్డి

జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట:మే 28:ప్రభుత్వ గుర్తింపు పొందిన డీలర్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని ఏవో ప్రభాకర్ రెడ్డి అన్నారు.నకిలీ పత్తి విత్తనాలు, విత్తనాల కొనుగోలు పై రైతులు అవగాహన కలిగి ఉండాలని ఏవో ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఇటిక్యాల, గుల్లకోట, సూరారం, చందారం, వెంకట్రావు పేట గ్రామాలలో రైతులకు నకిలీ పత్తి విత్తనాలు, విత్తన కొనుగోలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... రైతులు లూజుగా ఉన్న సంచులలో ఉన్న విత్తనాలు కొనుగోలు చేయరాదు అని. విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుండి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని. విత్తన ప్యాకెట్ మరియు బిల్లు ను వంటకాలం పూర్తయి వరకు భద్రంగా దాచుకోవాలని. వ్యవసాయ శాఖ ద్వారా అధికృత డీలర్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. విత్తన ప్యాకెట్ మీద తయారీ తేదీ కాలం ముగిసే తేదీ చూసుకోవాలని. గ్రామాలలో తక్కువ ధరకు ఎక్కువ ధరకు అమ్మే వారి వివరాలు వ్యవసాయ అధికారికి తెలుపాలని అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు గోవర్ధన్ రెడ్డి, ప్రసన్న , ఇర్ఫాన్ యాస్మిన్, శ్రీనివాస్, అనూష, మరియు రైతులు పాల్గొనడం జరిగింది

## ఎన్ ఎస్ యూ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్ యాదవ్



జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ మే 27 :హుజురాబాద్ కు చెందిన గండు ప్రశాంత్ యాదవ్ ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కి సంబంధించిన పత్రాన్ని సోమవారం ఆయన అందు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనని జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసిన కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. తన ఎంపికకు కృషి చేసిన ఎన్ ఎస్ యు ఐ ఏ ఐ సి సి ఇంచార్జ్ కన్హయ్య కుమార్, జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్, రాష్ట్ర ఇంచార్జ్ మహమ్మద్ ఫహద్, ప్రతిక్ సింగ్, జిల్లా ఇంచార్జ్ నిరంజన్, జిల్లా అధ్యక్షుడు మునిగంటి అనిల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దీంతో పాటు తనకు ప్రత్యేకంగా పరోక్షంగా సహకరించిన నియోజకవర్గ నాయకత్వానికి కృతజ్ఞుడనై ఉంటానన్నారు. తనపై నమ్మకంతో అప్పజెప్పిన పదవిని సక్రమంగా నిర్వహించి విద్యార్థులకు న్యాయం జరిగేలా పోరాడుతానని అన్నారు.



## తీన్మార్ మల్లన్న కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ కృత్ఞతలు.

### కొంగంటి రాజు కుమార్ పరకాల MLC ఎన్నికల ఇంచార్జీ

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ మే 27: సోమవారం MLC పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గారి కోసం కష్టపడ్డా నియోజకవర్గం %మీాూ% రేవూరి ప్రకాష్ రెడ్డి గారు మరియు నియోజకవర్గ కో ఆర్డినేటర్ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్ గారు టీం పరకాల నియోజకవర్గం మండల అధ్యక్షులు, గ్రామ నాయకులకు, కార్యకర్తలకు ఓటు వేసిన పట్టభద్రులు అందరికీ తీన్మార్ మల్లన్న గారి తరుపున ప్రత్యేక ధన్యవాదములు. గెలిచాక మన పరకాల నియోజకవర్గంలో మల్లన్న గారు తప్పకుండ పర్యటించి మనలని కలుస్తారని తెలుపుటకు సంతోషిస్తున్నాం అని కొంగంటి రాజు కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు ..



## ఎమ్మెల్సీ పట్టభద్రుల పోలింగ్ పరిశీలన

జన సముద్రం న్యూస్ హుజురాబాద్ మే 27: పట్టభద్రుల ఎమ్మెల్సీ వోటింగ్ సందర్భంగా పోలింగ్ పరిశీలనలో భాగంగా కాజీపేట 62 వ బూత్ వద్దకు , వెళ్లి పోలింగ్ సరళిని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలతో మాట్లాడి పోలింగ్ సరలీని అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనతి కాలంలోనే ప్రజావ్యతిరేకతకు గురైందని, అందుకని ఎమ్మెల్సీగా రాకేష్ రెడ్డి ఘనవిజయం ఖాయమని, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రావుల రాజలింగారెడ్డి, వర్దినేని రవీందర్ రావు తదితర నాయకులు ఉన్నారు.



## పట్టభద్రుల ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా మే.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ వలిగొండ మండలంలో ఉమ్మడి వరంగల్,ఖమ్మం,నల్లగొండ పట్టభద్రుల ఉప ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,వారి కుమార్తె కుంభం కీర్తి రెడ్డి.

## పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కుంభం,ఎమ్మెల్సీ అభ్యర్థి మల్లన్న,తంగళ్ళపల్లి



యాదాద్రి భువనగిరి జిల్లా మే.27, భువనగిరి నియో జకవర్గ ప్రతినిధి :జన సముద్రం న్యూస్ భువనగిరి జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, టిపిసిసి డెలిగేట్ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,జిల్లా యు వజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్రె నరేష్ పాల్గొన్నారు.

# ఘనంగా రమాబాయి అంబేద్కర్ 89 వ వర్ధంతి



జన సముద్రం న్యూస్ హైదరాబాద్ మే 27: బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ధర్మపత్ని , మహాసాధ్వి, త్యాగశీలి రమాబాయి అంబేద్కర్ 89వ వర్ధంతి కార్యక్రమం హుజురాబాద్ లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ జయంతి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా , నిర్వహించారుఈ కార్యక్రమంలో రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలతో కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రమాబాయి అంబేద్కర్ తన జీవితాన్ని సమాజం కోసం త్యాగం చేసి అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి ఆయన విదేశాలలో చదువుతున్నప్పుడు తాను కష్టపడి సంపాదించిన మొత్తాన్ని అంబేద్కర్ కు పంపించి సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం అయింది. తన పిల్లలను కోల్పోయినప్పటికీ మనోధైర్యంతో దేశంలోని పిల్లల భవిష్యత్తు కోసం అంబేద్కర్ కు పూర్తి సహాయాన్ని అందించింది. ఈ సందర్భంగా ఆమె సేవలను గుర్తు చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ చైర్మన్ ఖలీద్ హుస్సేన్, దళిత బహుజన నాయకులు వేల్పుల రత్నం , చందుపట్ల జనార్ధన్ ,పట్టణ కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, హుజురాబాద్ జిల్లా సాధన సమితి చైర్మన్ భీమోజు సదానందం, బాబు జగ్జీవన్ రామ్ జయంతి కమిటీ అధ్యక్షుడు రొంటాల సుమన్ , పూలే జయంతి కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రుద్రారపు రామచంద్రం ,మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్, కొలిపాక శంకర్, మాడుగుల ఓదెలు, రామ్ సారయ్య , మొలుగు రమేష్, తిరునాహరి రమేష్, ఎర్ర నాగరాజు, ఇల్లందుల రమేష్, ఏను అశోక్, సాదుల రవీందర్ బాబు , సొల్లు సారయ్య, గాజుల సంపత్, ఎర్రబొజ్జు నారాయణ ,వేల్పుల మల్లయ్య, బొరగాల సారయ్య తదితరులు పాల్గొన్నారు



## బాల్య మిత్రుడికి ఆర్థిక సాయం

జన్నారం జన సముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రానికి చెందిన నగురు శ్రీనివాస్ గత కొన్ని రోజులుగా ఆర్థిక పరిస్థితులు బాగులేక బాధపడుతుండగా, కూతురు పై చదువుల నిమిత్తమై తన తోటి మిత్రులు 1993-94 టెన్త్ బ్యాచ్ జన్నారం ప్రభుత్వ పాఠశాల స్నేహితులు విషయం తెలుసుకుని సోమవారం రోజున 26200/- రూపాయల ఆర్థిక సహాయాన్ని శ్రీనివాస్ స్వగృహానికి వెళ్లి అందించి ఆ కుటుంబానికి తమ వంతుగా అండగా నిలిచారు.అనంతరం బ్యాచ్ మిత్రులు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా శ్రీనివాస్ కూతురు పైచదువుల కోసం అండగా నిలుస్తామని ఈ సందర్భంగా వారికి భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఫజల్ ఖాన్, గొల్లపల్లి వెంకటరమణ, దాగ్రాజుల రాజన్న, మక్సుద్, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## వాట్సప్ స్టేటస్ సోషల్ మీడియా ద్వారా స్పందిస్తున్న దాతలు



జన సముద్రం న్యూస్ మే 27:వరంగల్ జిల్లా కరింబాద్ ప్రాంతానికి చెందిన ఆడేపు రాజేష్ కుటుంబీకుల దీనస్థితి...వరంగల్ జిల్లా కరిమాబాద్ ప్రాంతానికి చెందిన అడేపు రాజేష్ ,కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం పెద్ద పాపయ్య పల్లె గ్రామానికి చెందిన సంగెం అఖిల కి 2016 డిసెంబర్ లో విరి వివాహం జరిగింది..వీరికి ఇద్దరు పిల్లలు..అభిరామ్(6),వేద(2).రాజేష్ ఒక ప్రయివేటు కంపెనీ లో సూపర్ వైజర్ గా చేస్తున్నాడు..నెలకు 15000 జీతం..రెక్కాడితే డొక్కాడని పరిస్థితిలో ఓ మాయ రోగం వీళ్ళ దాంపత్యం లో చిచ్చుపెట్టింది.. వల్ల జీవితాన్ని అల్లకల్లోలం చేసింది..వారం రోజుల కింద తల నొప్పి వస్తుంది అని చెప్పి కింద పడిపోయాడు.ఎంజీఎం ఆసుపత్రి కి తీసుకెళ్తే పరిస్థితి బాగాలేదు ఏదైనా ప్రయివేటు ఆసుపత్రి కి తీసుకెళ్ళమని వాళ్ళు చెప్పారు.అక్కడి నుండి హన్మకొండ లోని మాక్స్ కేర్ ఆస్పత్రి తీసుకెళ్తే పరిస్థితి క్రిటికల్ గా ఉంది...ఆపరేషన్ చేయాలి అని దీనికి లక్షల్లో ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారు.. రోజు చేసుకుంటే బ్రతికే వల్ల పరిస్థితి లో ఎం చేయాలో దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నారు..దాతలు సహాయం చేయాలని తన భర్త నీ కాపాడండి అంటూ రాజేష్ భార్య అఖిల విలపిస్తుంది.రాజకీయ నాయకులు అయినా,ఎవరైనా దాతలు అయినా రాజేష్ నీ ఆదుకోవాలని కోరుకుంటున్నాం.. సహాయం చేయాలి అనుకునేవారు ఫోన్ పే,మరియు గూగుల్ పే ద్వారా అమౌంట్ పంపగలరు..ఆడేపూ అఖిల రాజేష్ 9381575733 సంగెం రఘు 8790052262..





## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి,రాష్ట్ర నాయకులు చింతల

యాదాద్రి భువనగిరి జిల్లా మే.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోచంపల్లి మరియు వలిగొండ పోలింగ్ కేంద్రాలని సందర్శించిన జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తొలి సమయం, ఎడిటర్ వి అయోధ్య రామయ్య పై దాడికి పురమాయించిన వారి పై కుట్ర కేసు నమోదు చెయ్యాలి బోడ రమేష్

### అయోధ్య రామయ్య కు రక్షణ కల్పించాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మే27: లోక్ సభ ఎన్నికల దృష్ట్యా.. గాంధీ పురం పోలింగ్ బూత్ లో వార్త కవరేజికి వెళ్లిన తొలి సమయం, ఎడిటర్ వి. అయోధ్య రామయ్య పై దాడి చేయడాన్ని ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా కమిటీ తీవ్రంగా కండిస్తూ.. ఇలాంటి సంఘటన జరుగకుండా ఆగంతకుడు వెనుక ఉన్న కుట్ర దారుల పై కేసులు నమోదు చెయ్యాలని ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా ప్రసిడెంట్ బోడ రమేష్ డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ప్రెస్ నోట్ ద్వారా తెలియజేస్తూ.. మానుకోట లో వివిధ రూపాల్లో ఉన్న ప్రభుత్వ భూముల సర్వే నంబర్ లను మార్చివేసి సుమారు 5వేల ఏకురాలను కతం చేసారని అన్నారు. ప్రభుత్వ భూములు వందల్లో కూడా లేవని అన్నారు ఈ విషయాలు వెలుగు లోకి రాకుండా ధైర్యంగా వార్తలు రాసే జెర్నలిస్ట్ లను భయ బ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదనపడ్డారు.. అందులో భాగంగానే సీనియర్ జర్నలిస్ట్ అయోధ్య రామయ్య పై దాడి జరిగింది అన్నారు.. ఏ సంబంధం లేని గుర్తుతెలువని అ అగంతకుడి దాడి వెనుక ఉన్న అసలు వ్యక్తులను గుర్తించి కేసులు నమోదు చెయ్యాలన్నారు



## బీబీనగర్ లో ఎన్నికల సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా మే.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.అనంతరం కార్యకర్తలతో కలిసి ముచ్చటించిన అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,ఎంపీటీసీ 2 సభ్యులు గోలి నరేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మాజీ జెడ్పిటిసి సందిగారి బసవయ్య,సీనియర్ నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్,బండారు ఆగమయ్య గౌడ్,గూడూరు నిఖిల్ రెడ్డి,దండెం ప్రభాకర్,సోమ ముత్యాలు,ఎరుకల పాండు రంగం గౌడ్,గూడూరు మహిపాల్ రెడ్డి,లింగారెడ్డి,వీరునాయక్,చెరుకు బాలరాజు గౌడ్,బద్దం వాసుదేవ రెడ్డి,దూడల మధు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఓటు హక్కు వినియోగించుకున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ దంపతులు

సూర్యాపేట జిల్లా: తుంగతుర్తి నియోజకవర్గం:సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రంలో నల్లగొండ - ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో భాగంగా తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు శ్రీ డా.గాదరి కిశోర్ కుమార్ వారి సతీమణి శ్రీమతి గాదరి కమల తో కలిసి తిరుమలగిరి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 449వ బూత్ లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుక ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు తథ్యమని ధీమా వ్యక్తం చేశారు అదేవిధంగా సూర్యాపేట జిల్లా జడ్పీ చైర్పర్సన్ గుజ్జ దీపికా యుగంధర్ రావు దంపతులు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకొని రాకేష్ రెడ్డి గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో... గుండగాని కవిత రాములు గౌడ్ తుంగతుర్తి పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకొని హర్షం వ్యక్తం చేశారు



## దాడి లో గాయపడిన టీడీపీ కార్యకర్తలకు ఆర్ధిక సహాయం

జనసముద్రంన్యూస్, మే27, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం,మాచర్ల టౌన్. నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాలమేరకు,13-05-2024 ఎలక్షన్ రోజు కేశవరెడ్డి ఆఫీస్ పై జరిగిన వైసీపీ గూండాల దాడిలో గాయపడిన పార్టీ కార్యకర్తల ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. వారిలో మాచర్లపట్టణ టిడిపి అధ్యక్షుడు కొమర దుర్గారావు తురక శివ, శ్రీనుకు 5000/- రూపాయలు, తురక నాగరాజు కు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే బొట్లగుంట వీరాంజనేయులు 50 కేజీల రైస్ బ్యాగులు రెండు అందజేశారు. ఈ కార్యక్రమంలోమాచర్ల ప్రధాన కార్యదర్శి బండ్ల శీను, చల్లా హరి బాబు, మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు, బత్తుల భవాని శంకర్, బత్తుల సతీష్ కుమార్, దేరంగుల వెంకటేష్ పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ వసంతాలమ్మ అమ్మవారుకి డీపీఓ దంపతులు విశేష పూజలు

జనసంద్రమును ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 27 ముచ్చుమిల్లిలో కొలువైన శ్రీశ్రీశ్రీ వసంతాలమ్మ అమ్మవారికి ఏలూరు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీవాస విశ్వనాథ్, శైలజ దంపతులు విశేష పూజలు చేసారు. భక్తులకు కొంగుబంగారంగా పిలవబడుతు కోరిన కోరికలు తీర్చే దేవతగా అమ్మవారు దర్శనం ఇస్తుంటారని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ కారణంతో అనేక మంది భక్తులు ఇతర ప్రాంతాల నుంచి వచ్చి వసంతలమ్మా అమ్మవారి మొక్కులు తీర్చుకోవడం అనవయితీ. ఈ సందర్భంగా డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ శైలజ దంపతులు అమ్మవారికి గరగలతో మొక్కు తీర్చుకున్నారు. సందర్బంగా డీపీఓ మాట్లాడుతూ సతీమణి శైలజ పూర్వికులు ముచ్చిముల్లి ప్రాంతానికి చెందినవారని, ఉద్యోగరీత్యా జిల్లాకి దూరంగా ఉన్నా అనేక మంది బంధువులు రామచంద్రపురం పరిసర ప్రాంతాలలో ఉండడం వలన పండగలకు, కుటుంబ కార్యక్రమాలకు రావడం జరుగుతుందని అన్నారు. వార్షిక వేడుకలలో భాగంగా ఆదివారం వసంతాలమ్మా అమ్మవారికి గరగల సంప్రదాయంతో భక్తులు మొక్కులు తీర్చుకోవడంతో ఏలూరు డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్, శైలజ దంపతులు కుటుంబ సభ్యులతో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్బంగా కమిటీ సభ్యులు డీపీఓ దంపతులకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించి సత్కరించారు.




## బి కొత్తకోటలో మైనర్ బాలికపై అత్యాచారం...పోక్సో కేసు నమోదు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ మే 28 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లె నియోజకవర్గం లోని బి కొత్తకోట పోలీసులు మైనర్ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టిన వ్యక్తిపై ఒక్సో కేసు నమోదు చేశారు. పేటీఎం మండలం మల్లెలకు చెందిన ఆంజనేయులు బి కొత్తకోటలో ఉన్నటువంటి వారి దగ్గరు బంధువైన మైనర్ బాలికను లొంగదీసుకుని అత్యాచారానికి వడిగట్టాడు. బాధితురాలి తల్లిదండ్రుల ఫిర్యాదుతో బి.కొత్తకోట సీఐ సూర్యనారాయణ ఫోక్సో అత్యాచారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## ఏలూరు సి.అర్.రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో %జుఎవీ% లను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ భద్రతా చర్యలను పరిశీలించిన ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీమతి డి మేరీ ప్రశాంతి ఐపీఎస్ వారు

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్ట్ మే 27247 పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో బందోబస్తు విధులు మరియు కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ.ప్రతి స్ట్రాంగ్ రూమ్, పరిసరాలలో సిసి టివి కెమెరాలతో ప్రత్యేక నిఘాస్ట్రాంగ్ రూమ్ ల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు మరియు సిబ్బందికి పలు సూచనలు, సలహాలు.కౌంటింగ్ పక్రియ పూర్తయ్యేవరకు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సమర్ధ వంతంగా విధులు నిర్వర్తించాలి.స్ట్రాంగ్ రూమ్ కి నలువైపులా పోలీస్ పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలోని పోలీసు అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడుతూ గార్డ్ సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేయాలని ఆదేశాలు ఇచ్చిన జిల్లా ఎస్పీ

# ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ఓట్ల లెక్కింపు

### శిక్షణా కార్యక్రమంలో సిబ్బందికి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశం



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 27 ఏలూరు/వట్లూరు , మే, 27 : ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ఓట్ల లెక్కింపు చెయ్యలనీ జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ కౌంటింగ్ సిబ్బందిని ఆదేశించారు. స్థానిక రామచంద్ర ఇంజనీరింగ్ కాలేజ్ లో సోమవారం ఎన్నికల ఓట్ల లెక్కింపు సిబ్బందికి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి సూర్యతేజ, డిఆర్ఓ డి. పుష్పమణి, రిటర్నింగ్ అధికారులతో కలిసి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల ప్రక్రియలో మొదటి భాగమైన పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించారని సిబ్బందిని అభినందిస్తూ, అదే స్ఫూర్తితో తదుపరి అంకమైన కౌంటింగ్ ప్రక్రియను కూడా పారదర్శకమైనరీతిలో ప్రశాంతవాతారణంలో నిర్వహించాలన్నారు. ఏలూరులోని సర్. సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో జూన్, 4వ తేదీన ఉదయం 7 గంటల నుండి ప్రారంభమవుతుందన్నారు. ఓట్ల లెక్కింపునకు 14 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఓట్ల సంఖ్యను బట్టి 16 నుండి 21 రౌండ్ల వరకు కౌంటింగ్ ఉంటుందన్నారు. ఓట్ల లెక్కింపు సిబ్బంది ఎటువంటి కంగారు, గందరగోళం లేకుండా ప్రశాంతమైన మనస్సుతో కౌంటింగ్ విధులకు హాజరు కావాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది విధులకు సంబందించిన ర్యాండమైజేషన్ అదేరోజు ఉదయం 5 గంటలకు జరుగుతుందని, సిబ్బంది అందరూ ఉదయం 6 గంటలకు కౌంటింగ్ సెంటర్ వద్ద హాజరుకావాలన్నారు. కౌంటింగ్ సెంటర్ వద్ద సిబ్బందికి ఉదయం అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగిందని, అల్పాహారం అనంతరం సిబ్బంది ర్యాండమైజేషన్ తమకు కేటాయించిన నియోజకవర్గానికి సంబంధించి కౌంటింగ్ సెంటర్ కు వెళ్లి రిటర్నింగ్ అధికారికి రిపోర్ట్ చేయాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి ఎన్నికల సంఘం జారీ చేసిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. శిక్షణా సమయంలో అన్ని అంశాలపై క్షుణ్ణంగా అవగాహన పెంచుకోవాలని, ఏదైనా సమస్య ఎదురైతె రిటర్నింగ్ అధికారి దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని, వాటిని సిబ్బందికి శిక్షణలో తెలియజేయడమే కాక, శిక్షణా ప్రదేశంలో ప్రాక్టికల్ శిక్షణ నిమిత్తం డెమో కూడా నిర్వహిస్తున్నామన్నారు. సరైన కారణం లేకుండా పోస్టల్ బ్యాలెట్ ఓటును తిరస్కరించకూడన్నారు. సిబ్బంది డెమో ద్వారా మరింత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. సిబ్బంది తమ సందేహాలను శిక్షణా అధికారి చక్రపాణి ని అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బారావు, ఏలూరు ఆర్డీఓలు ఎన్ .ఎస్.కె. ఖాజావలి, కె. అద్దయ్య , వై. భవానీశంకరి, జిల్లా పంచాయతి అధికారితూతిక శ్రీనివాస విశ్వనాథ్, ముక్కంటి, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఎస్. వెంకటకృష్ణ, వివిధ శాఖల అధికారులు, కౌంటింగ్ సిబ్బంది పాల్గొన్నారు

# గర్భంతో ఉన్న స్త్రీలు లింగ నిర్ధారణ...చేయించుకోవడం చట్టరీత్యా నేరం

### స్త్రీ పురుష నిష్పత్తి సమానంగా, చూసే బాధ్యత అందర మీద ఉంది..!! డెమో ఆఫీసర్ దేవ శిరోమణి






అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ మే 27 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం జరిగిన సమావేశంలో ప్రస్తుత సమాజంలో స్త్రీ పురుష నిష్పత్తి సమానంగా ఉండేలా.. చూసే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని, డిఎం అండ్ హెచ్ వో కార్యాలయం డెమో ఆఫీసర్ దేవ శిరోమణి తెలిపారు..! సోమవారం ఆమె మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ సిబ్బంది కి సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం గురించి వివరించారు ముఖ్యంగా గర్భంతో ఉన్న స్త్రీలు లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకోరాదని అట్లు చేయించుకుంటే చట్టపరిధిలో నేరమని తెలిపారు. అలాగే సాధారణ ప్రసవాలు గురించి తెలియజేశారు. స్త్రీ పురుష నిష్పత్తి సమానంగా లేకుంటే జరిగే అనర్థాల గురించి ఆడపిల్ల యొక్క ప్రాముఖ్యత గురించి అలాగే లింగ నిర్ధారణ పరీక్షలు చేసేవారికి వేసే శిక్షల గురించి క్షుణ్ణంగా వివరించారు. ఆడపిల్లల్ని కాపాడాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. మరియు అనవసరంగా సిజేరియన్ ఆపరేషన్ చేయించుకోవడం గురించి దాని ద్వారా తల్లులకు వారి కుటుంబ సభ్యులకు దాని వలన వచ్చే ఇబ్బందుల గురించి అవగాహన కల్పించాలన్నారు. సాధారణ ప్రసవాల వలన తల్లి బిడ్డల ఆరోగ్య పరిస్థితి బాగుంటుందని తెలిపారు సిజేరియన్ ఆపరేషన్ చేయించుకునే తల్లులకు దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని మరియు డబ్బులు కూడా వృధా అవుతాయని కావున అత్యవసర పరిస్థితులలో తప్ప సహజంగా సిజేరియన్ ఆపరేషన్ చేయించు కోకూడదని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కువగా సాధారణ కాన్పులు జరుగుతాయని కావున ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పులు చేయించుకోవాలని గర్భవతుల మరియు వాళ్ళ తల్లులకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజస్విని, సిహెచ్ఓ సుధాకర్, హెచ్ ఈ ఉషారాణి, పి హెచ్ ఎన్ గంగులమ్మ, సూపర్వైజర్ సరోజ, శివయ్య,ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన గిరిజన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి - గిరిజన సంఘం జిల్లా కమిటీ



జనసముద్రం న్యూస్. పాచిపెంట మండలం. తేదీ: 27 మార్చి 2024. పార్వతీపురం మన్యం జిల్లా పాచిపెంట మండలం పాంచాలి గ్రామ పంచాయితీ సీతంపేట, జీలిక వలస,గిరిజనులు సాగు చేస్తున్న పంట భూములు గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి వలన భూములు కోల్పోయిన గిరిజనులకు నష్టపరిహారం చెల్లించాలని సి.పి.ఎం గిరిజన సంఘం ఆధ్వర్యంలో లోడింగ్ బల్లును ఆపి నష్ట పరిహారం చెల్లించాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. భూములు కోల్పోయిన గిరిజనులు కొర్ర సోమయ్య, డుంబురు లచ్చయ్య, సింగరాపు చిన్నయ్య, రూడిజన్నీ సోంబయ్య, సోమయ్య, లచ్చయ్య, పైడమ్మ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో సి.పి.ఎం జిల్లా కమిటీ సభ్యులు మర్రి శ్రీనివాసరావు, కోరాడ ఈశ్వరరావు సంయుక్తంగా మాట్లాడుతూ భూములు కోల్పోయిన నిరుపేద గిరిజన రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని, అధికారులకు తెలియజేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన జీడితోటలను రహదారులు సందర్భంగా ధ్వంసం చేశారని మిగతా పంట భూములలో గ్రీన్ ఫీల్డ్ రహదారి వలన రాళ్లు మట్టి పోసి భూములు లేకుండా చేస్తున్నారని సాగు భూముల్లో వేస్ట్ మెటీరియల్ వేసి పంట భూములను ధ్వంసం చేస్తున్నారని సాగు చేస్తున్న రైతులు కి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఈ విధంగా వ్యవహరించడం సరైంది కాదని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఆర్డిఓ ఇతర గ్రీన్ఫీల్డ్ హైవే ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని ఆయా గ్రామాల్లో భూములు కోల్పోయిన గిరిజన రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని లేదంటే ప్రజా సంఘాలను కూడగట్టి ఆందోళన చేపడుతామని అన్నారు.



## జాతీయస్థాయి స్కేటింగ్లో వికసించిన అనంత చిరుత గుండాల హేత్విక రెడ్డి

జనసముద్రం న్యూస్,అనంతపురం జిల్లా,మే27:నేషనల్ ర్యాంకింగ్ ఓపెన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్లో అనంతపురం హౌసింగ్ బోర్డు కు చెందిన హేత్విక రెడ్డి ప్రతిభ కనబరిచింది, ఈనెల 16 నుంచి 19 వరకు గోవాలో జరిగిన ఈ స్కేటింగ్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున పాల్గొన్న అనంత చిన్నారి కాంస్య పథకం సాధించింది. జాతీయస్థాయిలో పోటీపడి పథకం సాధించింది పలువురు అభినందించారు. స్కేటింగ్ కోచ్ ఆంజనేయులు గారి ప్రత్యేక శ్రద్ధ వలెనే పథకాలు సాధించిందని కుటుంబ సభ్యులు తెలపడం జరిగింది.




## యర్రగుంట్ల లో ఘోర రోడ్డు ప్రమా దం..దిల్ షాద్ అనే ముస్లిం యువత మృతి

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ మే 27 జనసముద్రం న్యూస్కడప జిల్లా ఎర్రగుంట్ల మండలం లోరాణివనుం కు చెందిన దిల్ షాద్ (50),అక్కడక్కడే మృతి....కడప రోడ్డు నందు కొడుకు ఫరూక్ మరియూ తల్లి దిల్ షాద్ బైక్ లో వెళుతూ వుండగావెనుక వైపు నుండి తమిళనాడుకు చెందిన TN23BK5103 నంబర్ గల లారీ ఢీ కొనడంతో అక్కడికిఅక్కడే దిల్ షాద్ అనే మహిళా మృతి..పూర్తి వివరాలు తెలియాల్సి వున్నవి..



## యర్రబాలెం లో కార్డెన్ చర్చ్ నిర్వహించిన పోలీసులు

జనసముద్రంన్యూస్,మే 27, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. మండలంలోని యర్రబాలెం గ్రామంలో సోమవారం సుమారు 50 మంది సీఆర్పీఎఫ్ బలగాల ఆధ్వర్యంలో పోలీసులు ముందస్తు చర్యల్లో భాగంగా కార్డెన్ చర్చ్ నిర్వహించారు. గ్రామంలోని వీధుల్లో పోలీస్ సైరన్ మోగిస్తూ కార్డెన్ చర్చ్ నిర్వహించారు.



## భువనగిరి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా మే.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరిలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన మాజీ మంత్రివర్యులు సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి,జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ జడల అమరేందర్,భువనగిరి మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు,మాజీ ఎంపీపీ అధికం లక్ష్మీనారాయణ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి నియోజకవర్గ స్థాయిఎమ్మెల్సీ పట్టభద్రుల పోలింగ్ శాతం 73. 47 నమోదయింది

| PS No | Total Voters | Polled Voters | Polled Percentage |
|---|---|---|---|
| 440 & Jajireddygudem | 1302 | 914 | 70.20 |
| 444 & Nagaram | 1088 | 805 | 73.99 |
| 450 & Thungathurthi | 760 | 563 | 74.08 |
| 451 & Thungathurthi | 759 | 577 | 76.02 |
| 448 & Thirumalagiri | 786 | 591 | 75.19 |
| 449 & Thirumalagiri | 906 | 665 | 73.40 |
| Total | 5601 | 4115 | 73.47 |

తుంగతుర్తి ప్రతినిధి మే 27 జనసముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో పట్ట బద్రుల ఎన్నికల పోలింగ్ సరళి ఈ క్రింది విధంగా ఉంది జాజిరెడ్డిగూడెం మండలం మొత్తం ఓట్లు 1302 గాను 914 నమోదు అయ్యాయి పర్సంటేజ్ 70. 20నాగారం మండలం మొత్తం ఓట్లు 1088 గాను 805 ఓట్లు పోలయ్యాయి పర్సంటేజ్ 73.99తుంగతుర్తి మండలం 1509 ఓట్ల గాను 1040 ఓట్లు పోలయ్యాయి పర్సంటేజ్ 75.08తిరుమలగిరి మండలం 1692 ఓట్ల గానం 11 56 ఓట్లు పోలయ్యాయి పర్సంటేజ్ 74.59మోత్కూర్ మండలం మొత్తం ఓట్లు 14 96 గాను 1109 ఓట్లు పోలయ్యాయి పర్సంటేజ్ 73.9 వివిధ మండలాలు ఏ విధంగా నమోదు అయ్యాయని పోలింగ్ ఆఫీసర్లు తెలియజేశారు



## కామేపల్లి లోమండలం ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

కామేపల్లి మండలం జనసముద్రం మే 27 మండలంలో పట్టభద్రుల ఉపఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 4 గంటల వరకు69.24% శాతంగా పోలింగ్ నమోదయినట్లు అధికారులు తెలిపారు. నాలుగు గంటల సమయంలో పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటు వేసే అవకాశాన్ని కల్పించారు . ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పోలింగ్ ముగిసిందని అధికారులు తెలిపారు. గతంలో పోల్చుకుంటే పట్టభద్రులు ఓటింగ్ శాతం భారీ సంఖ్యలో పెరిగిందని పేర్కొన్నారు. మండలంలోని బూతులు వారిగా వివరాలుబూతు నెంబర్: 293లో మొత్తం ఓట్లు 1134, పోలైన ఓట్లు 768.బూతు నెంబర్: 294 లో మొత్తం ఓట్లు 937, పోలైన ఓట్లు 666.మొత్తం ఓట్లు 2,071 పోలైన ఓట్లు 1434.(69.24%) శాతం ఓటింగ్ జరిగిందని అధికారులు తెలియజేశారు.

# జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు నకు పక్కా ప్రణాళికతో చర్యలు- జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ బి లత్కర్

### రాష్ట్రాల సీఈఓ లు, ఆర్ ఓ లతో కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

జనసముద్రంన్యూస్,మే27, పల్నాడు జిల్లా. జిల్లాలో జూన్ 4వ తేదీన చేపట్టనున్న ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ బి. లత్కర్ కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్ కు చెప్పారు. ఢిల్లీ లోని కేంద్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం నుండి సోమవారం కేంద్ర ఎన్నికల అధికారులు జ్ఞానేష్ కుమార్, డా.సుఖ్బీర్ సింగ్ సందు తో కలిసి కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్ వివిధ రాష్ట్రాల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల ఓట్ల కౌంటింగ్ ప్రక్రియపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్ మాట్లాడుతూ జూన్ 4వ తేదీన నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని పూర్తి పారద ర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్ఠమైన ప్రణాళికతో నిర్వహించాలని కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్ రాష్ట్రాల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఎటువంటి శాంతి భద్రతల సమస్య లేకుండా కౌంటింగ్ ప్రక్రియను



పూర్తిచేసేందుకు రిటర్నింగ్ అధికారులు పక్కా ప్రణాళిక సిద్ధం చేసుకుని అమలు చేయాలన్నారు. కౌంటింగ్ కొరకు నియమించిన సిబ్బందికి పూర్తిస్థాయిలో శిక్షణ అందిం చాలన్నారు. ఈవీఎం లను భద్రపరచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతను రిటర్నింగ్ అధికారులు ప్రతిరోజు సందర్శించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు జిల్లా లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు నకు చర్యలు చేపట్టామన్నారు.

## బీబీనగర్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు





యాదాద్రి భువనగిరి జిల్లా మే.27,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వం ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్,మండల మాజీ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెంగల వెంకట కిషన్ రావు,ఆకుల ప్రభాకర్,గాదే నరేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాస్,చింతల సుదర్శన్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శి గోలి సంతోష్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కొంతం లింగయ్య గౌడ్,మాజీ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మంచాల రవికుమార్,పిఎసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు మరియు సీనియర్ నాయకులు కొలను దేవేందర్ రెడ్డి,కొంతం భాస్కర్ గౌడ్,గూడ శ్రీశైలం,డబ్బికర్ రాజేశ్వర్,దేవరకొండ శ్రీనివాస్,మిట్టు,టంగుటూరి గణేష్,పచ్చిమట్ల వంశీ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పట్టబద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు వినియోగించుకున్న సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ మే 27 పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నేడు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలోని బూత్ నెంబర్ 592లో సీరియల్ నెంబర్ 814 ఓటు హక్కు వినియోగించుకున్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు మేధావులు ఎన్నుకునేటటువంటి ఎన్నికలు పట్టభద్రుల యొక్క సమస్యలపై ప్రశ్నించేటటువంటి అవకాశంభారత రాజ్యాంగం ద్వారా మనకు శాసనమండలికి ఎమ్మెల్సీ ఎన్నుకునేటటువంటి అవకాశం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ప్రతినిధిగా శాసన మండలికి పంపే అవకాశం పంపే అవకాశం ఉంది కాబట్టి నేను సోమవారం నా సామాజిక బాధ్యతగా నాకు భారత రాజ్యాంగం కల్పించేటటువంటి అవకాశాన్ని నేను వినియోగించుకున్నాను. వీరితోపాటు ముదిరాజ్ పట్టణ అధ్యక్షులు రాసమల్ల నాగయ్య ముదిరాజ్ ఓటు వినియోగించుకున్నారు.



## పేద కుటుంబానికి బియ్యం నిత్యావసర సరుకుల పంపిణీ

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ మే:2733వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా బీద కుటుంబమునకు నిత్యావసరసరుకులు అందజేత లయన్స్ క్లబ్ అఫ్ దేవరకొండ మిత్ర సభ్యులు లయన్ పగిడిమర్రి రఘురాములు-సంపూర్ణ దంపతుల 33వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఈ రోజు స్థానిక ఒక బీద కుటుంబంనకు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసినారు. ఈ సందర్భంగా మిత్ర అధ్యక్ష, కార్యదర్శి లయన్ అంకం చంద్రమౌళి, లయన్ కూరెళ్ల కృష్ణా చారి మాట్లాడుతూ లయన్స్ మిత్ర మెంబర్స్ తమ పుట్టినరోజులు, పెళ్లిరోజులు , పిల్లల పుట్టినరోజుల సందర్భంగా బీద వారికి సహాయం చేయడం అభినందనీయం అన్నారు. దాత లయన్ పగిడిమర్రి రఘురాములు మాట్లాడుతూ ఒక బీద కుటుంబంనకు సహాయం చేసే అవకాశం అందించిన మిత్ర వారిని కొనియాడినారు

## పోలీస్ దాడిలో వెయ్యి లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



గోకవరం. జనసముద్రం న్యూస్ మే 27 గోకవరం మండలం గంగపాలెం గ్రామ శివారులో సారా బట్టిపై ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది దాడి. సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 1000 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి, అమ్మకానికి సిద్ధంగా ఉంచిన 100 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన సంబంధించి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సై నాగరాజు హెచ్చరించారు.

## ఘనంగా జరిగిన ఎ . ఎస్.ఆర్ పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ 2,,వ వార్షికోత్సవ సదస్సు



జన సముద్రం న్యూస్ తేదీ 27అల్లూరి జిల్లా ఇంఛార్జిడి ఎం కె స్వామీరాజ వమ్మంగిమండలం లోఈ రోజు ఉదయం ఎ .ఎస్ .ఆర్ జిల్లా ఫాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రెండవ వార్షికోత్సవ సదస్సు నిర్వహించారు ఈ వార్షికోత్సవ సదస్సులో జిల్లా ముఖ్య నాయకులు,, జిల్లాలో 22 మండలాలలో ఉన్న సేవకులు సహవాస మీటింగ్ నకూ హాజరవటం జరిగింది. జిల్లా సెక్రెటరీ బిషప్ చంద్ర పాల్ కార్య క్రమం అధ్యక్షుడుగా కార్య క్రమం నిర్వహించారు. జిల్లా కార్యవర్గ అసోసియేషన్ ముఖ్య ఉద్దేశం డాక్టర్ స్టీవెన్ వివరించారు పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అందరిదీ క్షేమం ,, మేలు కొరకు ఏర్పాటు చేయబడిన సహవాసం. పేరు పెట్టుకొని పని చేయని సహవాసం కాదు!! ఖచ్చితంగా సేవకుల పక్షమున,, సేవకుల సమస్యల పట్ల పోరాటం చేసి సహాయ సహకారాలు అందించే పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇది అని తెలియజేశారు.దేవునికి మహిమ కరంగా ఘనంగా కార్యక్రమం జరిగింది అనంతరం కొందరు దైవ సేవకులకు సాలు వలతో సన్మానం చేసి మెమెంటోలు అందించడం జరిగింది.ప్రతి సేవకునికి ప్రోత్సాహమును ఉత్సాహమును కలుగజేసే విధానములో నిర్వహించడం జరిగింది.కార్యక్రమ బాధ్యతలు రాజ ఒమ్మంగిమండల పాస్టర్స్ ఫెలోషిప్ కార్యవర్గం బాధ్యతగా పని జరిగించారు.జిల్లా కార్యవర్గం,, మండల కార్య వర్గ సభ్యులకూ అభినందించడం జరిగింది.పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్,, జిల్లా సెక్రెటరీ, జాయింట్ సెక్రెటరీ,జిల్లా, మీడియా వింగు, డివిజనల్ చైర్మన్, డివిజనల్ కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆయా మండల కార్యవర్గ సభ్యులు, మండలాల్లో ఉన్న సేవకులు అందరూ పాల్గొనడం జరిగింది.

## బీబీనగర్ మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

యాదాద్రి భువనగిరి జిల్లా మే 27 భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలంలోని ఎమ్మెల్సీ ఓట్ల వివరాలు:బూత్ నెంబర్ 409 లో 1082 ఓట్లకు గాను 862 ఓట్లు పోలయినాయి. బూత్ నెంబర్ 410 లో 872 ఓట్లకు గాను 712 ఓట్లు పోలయినాయి.మొత్తం బీబీనగర్ మండలంలోని ఎమ్మెల్సీ ఓట్లు 1954 ఓట్లకు 1574 ఓట్లు పోలయినాయి.

## మహిళలు ఆరోగ్యంపట్ల శ్రద్ధ వహించాలి

### - ఎంపీపీ చిలుక రవీందర్



చొప్పదండి (జనసముద్రం న్యూస్):చొప్పదండి మం డలం రుక్మపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ తహసీల్దార్ నరేందర్ అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో భాగంగా మహిళల ఋతుస్రా వదినోత్సవ కార్యమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ చిలుక రవీందర్ హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలకి సహజ సిద్ధంగా కాలనుకునంగా జరిగే నెలసరి సక్రమంగా జరగకపోతే దానివల్ల ఇబ్బందులు అవుతే ప్రతి మంగళవారం చొప్పదండిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కి వచ్చి తగు పరీక్షలు చేయించుకొని ఋతుస్రావం సరిఅయిన సమయానికి జరిగేలా చూసుకోవాలి. ఒకవేళ సరిఅయిన సమయానికి తప్పి వెనక ముందు అయినా థైరాయిడ్ సమస్య ఉంటుంది కాబట్టి థైరాయిడ్ పరీక్షలు కాని ఇతర పరీక్షలు చేయించుకొని ఋతు స్రావం సరి అగు సమయంలో జరిగేలా చూసుకోవాలి అని సూచిస్తూ రక్త హీనత గాని ఇతర జబ్బులు ఉన్న యెడల డాక్టర్ గారిని సంప్రదించి వైద్య సలహాలు పాటిస్తూ, కాలనుగుణంగా వచ్చే పండ్లని విధి గా తినాలి. ఆహార సమయాన్ని తినే సమయ పద్దతి లోనే తినాలి. పండ్లు, ఆకు కూరలు తిన్న యెడల ఋతుస్రావ ఇబ్బంది నుండి విముక్తి కలుగుతుంది. ఇంటి పరిసరాలు కూడా పరిశుభ్రంగా చూసుకోవాలని తెలిపారు.తరువాత గ్రామంలోని పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, బృహత్ ప్రకృతి వనం నర్సరీ తరువాత గ్రామం లోని పారిశుధ్యాన్ని, పరిశీలించి గ్రామ గారిని మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది ని అభినందించారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ నరేందర్ గ్రామ కార్యదర్శి మెహతాబ్, లక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్ అంజలి దేవి, వివో లు మంగ, కవిత, కారోబార్ సలీమ్, అంగన్వాడి టీచర్ స్వరూప,ఆశ వర్కర్ లు, మహిళ సంఘాల అధ్యక్షులు, భారీగా మహిళా సోదరీమణులు అందరు పాల్గొన్నారు

# నడకతో బీపీ పరార్



మారుతున్న జీవనశైలి, పని ఒత్తిడి, ఆహారపు అలవాట్లు నడివయసు రాకముందే బీపీకి గురయ్యేలా చేస్తున్నాయి. వయసుతో నిమిత్తం లేకుండా హైబీపీ, లోబీపీతో సతమతమవుతున్న వారి సంఖ్య నానాటికీ పెరుగుతున్నది. బీపీ కారణంగా హృద్రోగానికీ చేరువ అవుతున్నారు. అయితే, రక్తపోటు నియంత్రణకు వ్యాయామానికి మించిన మందులేదని వైద్యుల సలహా. అలాగని భారీ కసరత్తులు చేయాల్సిన పనిలేదు. రోజూ 45 నిమిషాలపాటు వాకింగ్, జాగింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్ లాంటి సాధారణ శారీరక శ్రమతో రక్తపోటు నియంత్రణలో ఉంటుందని చెబుతున్నారు. మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురైనప్పుడు రక్తపోటు పట్టుతప్పుతుంది. అలాకావొద్దంటే మానసికంగా ప్రశాంతంగా ఉండటానికి ప్రాధాన్యం ఇవ్వాలి. అందుకోసం ఉదయం నడక మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ప్రశాంత వాతావరణంలో వ్యాహ్యాళికి వెళ్లొస్తే.. బీపీ నార్మల్ అవుతుంది. ఆరోగ్యమూ కుదుటపడుతుంది. స్మోకింగ్, మద్యపానం లాంటి దురభ్యాసాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. జంక్‌ఫుడ్, ప్యాకేజ్ ఫుడ్‌లో ఉప్పు శాతం ఎక్కువ. కాలక్షేపానికి వాటి మీద పడితే.. రక్తపోటు ముదిరి గుండెకు చేటు కలుగుతుంది. అందుకే, జంక్‌ఫుడ్ జంక్షన్‌లో తచ్చాడకుండా.. ఇంటివంటపై మనసు పారేసుకుంటే బీపీ అదుపులో ఉంటుంది. ఆరోగ్యం మెరుగ్గా మారుతుంది.





# కొరియన్.. మెరిసెన్..

**ఇవే ఇప్పుడు ఇండియాలో ట్రెండింగ్!!**

కొరియన్ ఇప్పుడు ఇండియాలో ట్రెండింగ్. బ్యూటీ, హెల్త్ టిప్స్, డ్రెస్సింగ్ స్టయిల్ అన్నిటా అక్కడి పద్ధతుల్ని మన వాళ్లు ఆచరిస్తున్నారు. ఇక, నగలు మాత్రం మడికట్టుకుంటాయా. తమ సౌందర్యాన్ని ఎవరైనా సరే ఆస్వాదించవచ్చని అమాంతంగా వచ్చి ఇక్కడ వాలిపోతున్నాయి. అందుకే నగల మోడళ్లలోనూ కొరియనే ఫ్యాషన్!మన ఆభరణాల్లో నవరత్నాలకు ప్రాధాన్యం ఇచ్చినట్లే, కొరియాలో అమెథిస్ట్, వైట్ జేడ్, గ్రీన్ జేడ్, స్మోకీ టోపాజ్‌లాంటివి విలువైన రత్నాలకు విలువిస్తారు. అమెథిస్ట్ కొరియన్లలో అత్యంత ప్రాచుర్యం పొందిన రాయి. ఇది మానసిక, శారీరక ప్రయోజనాలను అందిస్తుందని నమ్ముతారు. తెలుపు, ఆకుపచ్చ జేడ్‌లను ధరించడం ఆరోగ్యానికి మంచిదని భావిస్తారు. అందమైన నగల్లో స్మోకీ టోపాజ్‌కి ప్రాధాన్యం ఎక్కువ. కొరియన్ జువెలరీ బంగారం, వెండితో తయారైనప్పటికీ వాటిలో రాళ్లు, వజ్రాలు, ముత్యాలు, ఎనామిల్ మెరుపుల మేళవింపు ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఇవి సాధారణ నగలకంటే మరింత అందంగా మెరిసిపోతాయి. నోరిగే సంప్రదాయ కొరియన్ జువెలరీలో అధిక ప్రాచుర్యం పొందిన ఆభరణాలు నోరిగే, బిన్యోను. ఈ ఆభరణాలను బంగారం, వెండి లోహాలకు పట్టు దారాలు జోడించి తయారు చేస్తారు. ప్రకృతి, దైనందిన జీవితం ప్రేరణగా వీటిని రూపొందిస్తారు. అందుకే ఈ తరహా నగల్లో పువ్వులు, ఆకులకు ప్రాధాన్యం ఎక్కువ. కొరియన్ ఆభరణాలకు జోడించే పొడవాటి టాజిల్స్ కూడా ప్రత్యేకంగా ఆకట్టుకుంటాయి. వీటిని ధరించడం వల్ల సంపద, శాశ్వత యవ్వనం, అదృష్టం కలుగుతాయని నమ్ముతారు కొరియన్లు. ఇప్పుడు ఈ నగలు మనదగ్గరా టాప్‌లో ఉన్నాయి. ఆన్‌లైన్‌తో పాటు ప్రముఖ జువెలరీ షాపుల్లోనూ కొరియన్ స్టోర్స్ పేరుతో ప్రత్యేకంగా ఈ నగలను విక్రయిస్తున్నారు. మరెందుకు ఆలస్యం.. మీరూ ఓసారి ట్రై చేసి చూడండి!



# హైపర్ యాక్టివ్..

## ఇలాంటి పిల్లలను అలాగే వదిలేస్తే..

ఈ రోజుల్లో పిల్లల పెంపకం తల్లిదండ్రులకు సవాలుగా మారింది. ఈ తరం పిల్లల్లో చాలామంది హైపర్ యాక్టివ్‌గా ఉంటున్నారు. మరికొందరు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుంటారు. పదిమందిలో ఉన్నా.. నిశ్శబ్దంగా తమ పనిలో తాము నిమగ్నమవుతుంటారు. ఇలాంటి పిల్లలను అలాగే వదిలేస్తే.. పెద్దయ్యాక వారిలో ఆత్మన్యూనతా భావం పెరిగిపోతుంది. చొచ్చుకుపోయే స్వభావం లేకుడా పోతుంది. అలా జరుగొద్దంటే ఈ టిప్స్ పాటించండి.. పిల్లలు నిరంతరం చదువులు, ఆటల్లో మునిగిపోకుండా ఇంటిపనిలో భాగం చేయాలి. వారికి చిన్న చిన్న పనులు నేర్పుతుండాలి. పనిచేసే క్రమంలో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకుంటారు. ఇది వాళ్ల మానసిక ఎదుగుదలకూ దోహదం చేస్తుంది. పనిచేసే క్రమంలో పిల్లలను గమనించడం ద్వారా వారి మానసిక స్థితిగతులను, భావోద్వేగాలనూ తెలుసుకునే వీలు ఉంటుంది. పిల్లలకు వారి అనుభవాల ఆధారంగా కథలు చెప్పడం నేర్పించాలి. దీనివల్ల వారి జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. వారిలోని లోపాలను వారు అధిగమించగలుగుతారు. పిల్లలు సరిగ్గా కమ్యూనికేట్ చేయడానికి, ఎమోషనల్ డెవెలప్‌మెంట్ కోసం.. తల్లిదండ్రులు పిల్లలతో ఆరోగ్యకరమైన, దృఢమైన బంధాన్ని ఏర్పరచుకోవాలి. పిల్లలు ఏవైనా ప్రశ్నలు అడిగినపుడు విసుగు తెచ్చుకోకుండా, సమాధానాలు చెప్పటం వల్ల వారికి కొత్త విషయాలు తెలుసుకోవాలనే కుతూహలం పెరుగుతుంది. వాళ్లు కొత్త విషయాలు తెలుసుకుంటున్న కొద్దీ వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఏమైనా అడిగినపుడు తిట్టి, కొట్టి నిశ్శబ్దంగా కూర్చోబెడితే వారు ప్రశ్నించే తత్వాన్ని కోల్పోతారు. ఇది అలాగే కొనసాగితే వారి అభివృద్ధికి మీరే అడ్డుతగిలినట్టు అవుతుంది.



# మష్రూమ్ కాఫీ.. హెల్దీ ప్రయోజనాలెన్నో

వేడివేడి నురగలు కక్కే కాఫీ గొంతు దాటనిదే చాలామందికి రోజు ప్రారంభం కాదు. కొందరికైతే గంటకోసారి కాఫీరాగం పలక్క పోతే విసుగు పుడుతుంది. మెదడును ఉత్తేజపరచడంలో కాఫీ ఔషధంగా పనిచేస్తుంది. ఉదయాన్నే ఫిల్టర్ కాఫీ, మధ్యాహ్నానికి ఇన్‌స్టంట్ కాఫీ, సాయంత్రం మోచా కాఫీ ఇలా విడతల వారీగా రకరకాల కాఫీలు టేస్ట్ చేస్తుంటారు. ఈ రకాల్లో ఒకటి మష్రూమ్ కాఫీ. పుట్టగొడుగును ఎక్కువగా కూరలు, పిజ్జాల్లో సీజనింగ్‌గా వాడతారని తెలిసిందే. కానీ వీటితో చేసే కాఫీ కూడా చాలా ప్రత్యేకం. దీంతో పలు ఆరోగ్యప్రయోజనాలు ఉన్నాయి. మష్రూమ్ కాఫీ ఆందోళన, ఒత్తిడి తగ్గిస్తుంది. ఈ కాఫీలో అడాప్టోజెనిక్ లక్షణాలు ఉంటాయి. ఇవి ఒత్తిడిని తగ్గించేందుకు దోహదపడతాయి. పుట్టగొడుగుల కాఫీ తీసుకోవడం వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ వ్యాధుల బారినపడేవారు తరచూ ఈ కాఫీ తాగడం మేలు. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు మెండుగా లబిస్తాయి. ఇవి ఆరోగ్యాన్ని కాపాడటంతోపాటు చర్మ, జుట్టు సమస్యలను నివారిస్తాయి. మష్రూమ్ పౌడర్ సూపర్ మార్కెట్, ఆన్‌లైన్‌లోనూ లభిస్తుంది. చక్కెర, ఇన్‌స్టంట్ కాఫీ పౌడర్, పాలు కలిపి ఆ తర్వాత మష్రూమ్ పౌడర్ కలిపితే చాలు.. వేడివేడి మష్రూమ్ కాఫీ రెడీ!